పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

WANTED విలేకరులు కావలెను
పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..
9866366702, 9963261745

సంపుటి : 01 | సంచిక : 53 | వరంగల్ | గురువారం, 06 నవంబర్ 2025 | పేజీలు : 03

# సోమేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

- దివ్య అఖండజ్యోతి ప్రజ్వలన, గిరిప్రదక్షిణ
- కార్తీక పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి దేవస్థానం భక్తజనులతో కళకళలాడింది. ఈ పవిత్ర క్షేత్రంలో భక్తులతో కలిసి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, స్వయంగా గిరిప్రదక్షిణ చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అఖండ జ్యోతి ప్రజ్వలన చేసి, భక్తులతో కలిసి దీపారాధనలో పాల్గొన్నారు. లక్ష మంది భక్తులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు హర హర మహాదేవ నినాదాలతో మారుమ్రోగాయి. సాయంత్రం వెలుగుల్లో భక్తుల దీపాల కాంతి దేవస్థానాన్ని మరింత ఆధ్యాత్మికంగా మలచింది. యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కార్తీక పౌర్ణమి అనేది భక్తి, ఆత్మశుద్ధి, సదాచారానికి ప్రతీక. ఈ పవిత్ర రోజున గిరిప్రదక్షిణ చేసి, అఖండ జ్యోతి వెలిగించడం ద్వారా మనలోని చెడు ఆలోచనలు తొలగి, ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందన్నారు. పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక కేంద్రము. ఇక్కడ జరిగే ఉత్సవాల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. దేవస్థాన పూజారులు ఎమ్మెల్యేని పూర్ణకుంభాలతో స్వాగతించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. ప్రత్యేక హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. భక్తులందరూ దీపాలు వెలిగించి స్వామి దివ్య కృప కోసం పూజలు చేశారు.



# ధ్వంసమైన రోడ్లకు మహర్దశ

- **రూ.3 కోట్లతో రహదారి పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** వర్షాలతో పాలకుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వాల్మీడి, ముత్తారం గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోయి, గ్రామాల మధ్య రాకపోకలు అస్తవ్యస్తమయ్యాయి. రైతులు తమ పంటలను మార్కెట్కు తరలించలేక ఇబ్బందులు పడగా, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం కష్టమైపోయింది. ఈ పరిస్థితిని గమనించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి వెంటనే స్పందించారు. కోట్ల రూపాయల వ్యయంతో కొత్త రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే చేశారు. యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ధ్వంసమైన దారి కి మళ్లీ నిర్మించడానికి ప్రభుత్వం నుంచి మూడు కోట్ల నిధులను కేటాయించాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, భాస్కర్ గౌడ్, లావుడియా మంజుల, యాకాంతరావు తదితరులు పాల్గొన్నారు.

# గెరిల్లా యోధుడు నల్ల నర్సింహులు

- **నర్సింహులు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి**
- **సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా**




**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు గెరిల్లా యుద్ధ నాయకుడు, కామ్రేడ్ నల్ల నరసింహులు మహోన్నత పోరాటానికి నాయకత్వం వహించిన గొప్ప నాయకుడని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నల్ల నరసింహులు విగ్రహానికి సిపిఐ (ఎంఎల్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య పాల్గొని మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, ఎట్టి చాకిరి విముక్తి కోసం.. సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్ల నర్సింహులు గొప్ప పాత్ర నిర్వహించారని, ఆ పోరాటానికి ఈ ప్రాంతంలో నాయకత్వం వహించాడని ఆయన సేవలను కొనియాడారు. దోపిడీకి గురవుతున్న ప్రజలను సమీకరించి దళాలను నిర్మాణం చేసి, మిలటరీ సైన్యాలను పోలీసు బలగాలను, భూస్వామ్య శక్తులను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, మండల నాయకులు గ్యార రాజు, తూర్పాటి సారయ్య, గాయాల బాబు, నర్సయ్య, కోతి సుధాకర్, రవి వర్మ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## రహదారి సమస్యపై ఎమ్మెల్యే పల్లా నిరసన

**పాలకుర్తి వాణి, జనగామ:** జనగామ-సిద్దిపేట ప్రధాన రహదారి పనులు గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోయినందున తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ గ్రామస్తులు ఈనెల 4న ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న గ్రామస్తులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ రోజు ఉదయం ములాఖత్ ద్వారా వారిని కలిశారు. అరెస్టు చేసిన గ్రామస్తులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే , న్యాయమైన డిమాండ్లను అణచివేయడం సరికాదని తెలిపారు. పోలీసులను నిదిలినట్టుగా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని, పోలీసులు చేస్తున్న ఆవర్తనంపై ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ పరిస్థితిని జిల్లా కలెక్టర్ కూడా గమనించి పట్టించుకోవట్లేదని ఎమ్మెల్యే , గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత అకస్మాత్తుగా రాలితో బయలుదేరి చేవరాస్తా వద్ద సుమారు రెండు గంటల పాటు బైఠాయించి నిరసన తెలిపారు. బ్రిడ్జ్, రహదారి పనులు వెంటనే ప్రారంభించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.




## ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** నియోజకవర్గ కేంద్రంలో ఆధునిక వైద్య సేవలందించేందుకు ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటయింది. ఈ ఆసుపత్రి ని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి వైద్య సేవలను ప్రారంభించారు. యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం చాలా అవసరమన్నారు. ఇప్పటి వరకు చాలా మంది ప్రజలు సాధారణ చికిత్సల కోసం కూడా వరంగల్, హైదరాబాద్ నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఈ ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభమవడంతో స్థానిక ప్రజలకు తక్షణ వైద్య సహాయం లభిస్తుందన్నారు. ఇది పాలకుర్తి ప్రజల దీర్ఘకాల అవసరాన్ని తీర్చబోతుందని అన్నారు. హాస్పిటల్ అధినేత మాలోతు నరేష్, ఎం.హరిత, సింగా వెంకట్ రాజు, చారగొండ్ల ప్రసాద్, భోనగిరి కృష్ణమూర్తి, నాయకులు రాపాక సత్యనారాయణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.






## పెద్దవంగర లయన్స్ క్లబ్ కు అవార్డ్

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** మెంబర్షిప్ గ్రోత్ విభాగంలో ఉత్తమ లయన్స్ క్లబ్ గా పెద్దవంగర లయన్స్ క్లబ్ ఎన్నికయింది. నూతన సభ్యులను లయన్స్ క్లబ్ లో చేర్పించినందుకు గాను రీజియన్ పరిధిలో ఉత్తమ క్లబ్ గా మహబూబాబాద్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఆర్యచంద్రశేఖర్ గారి చేతులమీదుగా బుధవారం అవార్డ్ అందజేశారు. రీజన్ చైర్మన్ దామెర సరస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహబూబాబాద్ జిల్లాలోనీ లయన్స్ క్లబ్ లు పాల్గొని వారు కార్యక్రమాలను ప్రదర్శించారు. నూతన సభ్యులను చేర్చుకోవడం, సేవా కార్యక్రమాల యొక్క ఉపయోగ ఫలితాలు,ఆవశ్యకత తదితరుల అంశములపై జిల్లా మరియు పూర్వజిల్లా గవర్నర్లు హాజరై క్లబ్ ల పనితీరు పరిశీలించి ఈ అవార్డ్ అధ్యక్షుడు మల్లికార్జునచారి, వ్యవస్థాపక అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ రాపోల్ శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్ , అమృత రెడ్డి అందజేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లికార్జునచారి మాట్లాడుతూ.. ఈ అవార్డ్ సేవ చేయడానికి మరింత ప్రోత్సహన్నీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలొ జోన్ చైర్మన్ చిదిరాల నవీన్, పూర్వపు జిల్లాగవర్నర్లు లక్ష్మీనరసింహారావు, డాక్టర్ రాజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం తక్షణమే స్పందించి అధికారులను క్షేత్ర స్థాయిలో పర్యటింపజేసి రైతులను పరామర్శించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి కోరారు. పాలకుర్తి మండల కేంద్రములోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ సభాధ్యక్షత మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగాన్ని నిండా ముంచిందని, ఆరుగాలం కష్టించి రాత్రనక పగలనక పండించిన పంట తీరా చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు రైతులను దారుణంగా దెబ్బ తీశాయని వాపోయారు. జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, ఎస్టీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ ధరావత్ శ్రీనివాస్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు లకావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.









## సోమన్న ఆలయానికి

# పోటెత్తారు

### వైభవంగా కార్తీక పౌర్ణమి

పాల్గొన్న పాలకుర్తి

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి













Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341